


108 అంబులెన్స్‌లోనే ప్రసవం 2 లో

# సంగారెడ్డి మెదక్

సోమవారం 05 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:04

# తూప్రాన్‌లో భారీ ప్రాజెక్టుకు శుభారంభం..

# అమూల్ డైరీకి భూమిపూజ

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 04:** తూప్రాన్‌లో ప్రతిష్టాత్మక అమూల్ సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్టుకు ఆదివారం ఘనంగా భూమిపూజ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తూప్రాన్‌కు చేరుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఘనంగా స్వాగతం పలికారు. మిగతా 2 లో





# పంచాయతీ కార్యదర్శుల

# డుమ్మా!




- సెలవు పత్రం లేకుండానే గైర్హాజరు.. నామమాత్రంగా విధులకు హాజరు
- గంటసేపటికే ఇంటిబాట పడుతున్నారంటూ గ్రామస్తుల ఆరోపణలు
- అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు చేయాలని ప్రజల డిమాండ్

2 లో

# పంచాయతీ కార్యదర్శుల డుమ్మా!

మొదటిపేజీ తరువాయి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పంచాయతీ కార్యదర్శులే కార్యాలయాల్లో అందుబాటులో ఉండటం లేదని కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు కార్యదర్శులు సెలవు పత్రం సమర్పించకుండానే విధులకు గైర్హాజరవుతున్నారని, మరికొందరు నామమాత్రంగా పంచాయతీ కార్యాలయానికి హాజరై కొద్దిసేపటికే తిరిగి వెళ్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

### కార్యాలయానికి వచ్చేది గంటసేపేనా?

పలు గ్రామాల్లో ఒకరు, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మాత్రమే కార్యాలయానికి వచ్చి సుమారు గంటసేపు ఉండి తిరిగి ఇళ్లకు వెళ్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. దీంతో వివిధ సమస్యలపై పంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సమస్యల పరిష్కారానికి ఎవరు బాధ్యులు?

గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీలు, ఇంటి నిర్మాణ అనుమతులు, పంచాయతీ ధ్రువపత్రాలు తదితర అనేక సమస్యలపై ప్రజలు కార్యాలయాలను ఆశ్రయిస్తుంటారు. అయితే సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో చిన్నచిన్న పనుల కోసం కూడా పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.

### హాజరుపై పర్యవేక్షణ ఏదీ?

సెలవు తీసుకున్న కార్యదర్శులు నిబంధనల ప్రకారం సెలవు పత్రాలు సమర్పిస్తున్నారా? విధులకు హాజరయ్యే సమయాలు, కార్యాలయంలో ఉండే సమయాలను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారా? అనే ప్రశ్నలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యాలయాల్లో సిబ్బంది హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.




### ఆకస్మిక తనిఖీలు చేయాలి

కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీల్లో ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై పరిశీలన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సెలవు పత్రాలు లేకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, కార్యాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యాలయాలే సిబ్బంది అందుబాటులో లేక వెలవెలబోతే తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల విధుల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

# తూప్రాన్‌లో భారీ ప్రాజెక్టుకు శుభారంభం..

## అమూల్ డైరీకి భూమిపూజ

మొదటిపేజీ తరువాయి



అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ గౌడ్ అమూల్ సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పరిశీలించి, తూప్రాన్ ప్రాంతంలో అమూల్ డైరీ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై చర్చించారు.తూప్రాన్‌లో అమూల్ డైరీ ప్రాజెక్టు ఏర్పాటు కావడం పారిశ్రామిక అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెంపునకు దోహదపడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పాడి రైతులకు తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు లభించడంతో పాటు పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.అమూల్ ప్రాజెక్టు ఏర్పాటుతో తూప్రాన్ ప్రాంతానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు స్థానికంగా అభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కొత్త మార్గాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్‌లోనే ప్రసవం

మొదటిపేజీ తరువాయి

**రాయికోడ్ అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):**

రాయికోడ్ మండల సంగాపూర్‌కు చెందిన లక్ష్మి (29) ఆదివారం మధ్యాహ్నం పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే జరాసంగం 108 సిబ్బంది ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికమయ్యాయి.దీంతో 108 సిబ్బంది ఈశ్వంతి సాయికుమార్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా,లక్ష్మి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలను రాయికోడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు తల్లీబిడ్డలను పరీక్షించి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

# హత్నూర రెసిడెన్షియల్ కాలేజీలో విద్యార్థుల గొడవ

## - ప్రిన్సిపల్ శంకర్ నాయక్ అసమర్థత - పట్టించుకోని ఉన్నంత అధికారులు






**నర్సాపూర్ 4 అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రమైన హత్నూర ఆదివారం నాడు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ అసమర్థత వల్ల విద్యార్థులు తరచూ గొడవలు చేస్తూ కొట్టుకుంటూ గాయాల పాలవుతున్నారు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ ను ఆయనకు సహకరిస్తున్న పి,టి ప్రశాంత్ గౌడ్,పి,డి,వాసు గార్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా తిరగడం కొట్టుకోవడం గాయాల పాలవడం పూర్తిగా ప్రిన్సిపాల్ అక్కడ ఉండబడే స్టాఫ్ అసమర్ధత వల్లనే జరుగుతున్నాయని ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆరోపించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే నంబర్ వన్ గా ఉన్నటువంటి హత్నూర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిందని అన్ని రంగాల్లో ఉద్యోగాలు చేస్తు విధులు నిర్వహిస్తున్నారు కానీ అప్పుడు నంబర్ వన్ గా ఉన్న రెసిడెన్షియల్ని జీరో స్థాయికి దిగజారిసినటువంటి ప్రిన్సిపాల్ అతనితోపాటు కొంతమందిని సస్పెండ్ చేయాల్సింనా బాధ్యత ప్రభుత్వం మీద ప్రభుత్వ అధికారుల మీద ఉన్నదని వారు అన్నారు త్వరలోనే ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు కార్యక్రమంలో స్టేట్ ఎన్,ఎస్,యు ఐ సెక్రటరీ సాయి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు నల్లోల్ల మొగులయ్య మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు మహేష్ ఎల్లయ్య మాదిగ రాజు మాదిగ పెంటయ్య మహిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా హాజరత్ మహబూబ్ సుభహానీ గంధం మహోత్సవం

## - భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు.. ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం

**రాయికోడ్ అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో హాజరత్ మహబూబ్ సుభహానీ గంధం మహోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మజీద్ సదర్ మక్సూద్ మియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మత పెద్దలు, భక్తులు,





వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మసీదు నుంచి గంధాన్ని డప్పు చప్పుళ్లు, ఖవ్వాలీల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గ్రామ శివారులోని ఈద్గా సమీపంలో ఉన్న హాజరత్ మహబూబ్ సుభహానీ దర్గాకు చేరుకున్నారు. దర్గా వద్ద గంధం పూసి, దట్టిని కప్పి, పూలమాలలు సమర్పించారు. ఫాతెహా నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా భక్తులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. గంధం మహోత్సవానికి వచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.కార్యక్రమంలో మజీద్ నాయబ్ సదర్ మౌలానా షఫియొద్దీన్, కమిటీ సభ్యులు మహమ్మద్ అరిఫ్, మహమ్మద్ జావీద్, స్థానిక సర్పంచ్ రాధాతుకారం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల కేదారినాథ్ పాటిల్, టెంపుల్ చైర్మన్ సతీష్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, నాయకులు బి. సంఘమేశ్వర్ పటేల్, ఎం. సంఘమేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, మత పెద్దలు, నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలపై రైతుల ఆగ్రహం..

## సబ్‌స్టేషన్ ముట్టడి

**కల్హేర్, అక్టోబర్ 4, ప్రజాజ్యోతి:**

కల్హేర్ మండల కేంద్రంలో విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలపై రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆందోళనకు దిగారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ కల్హేర్ విద్యుత్





సబ్‌స్టేషన్‌ను ముట్టడించి నిరసన తెలిపారు.వ్యవసాయ మోటార్లకు తరచూ లోవోల్టేజీ రావడంతో మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు నీరందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆందోళన సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని ఫర్నిచర్, రికార్డులు చిందరవందరగా మారినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు సబ్‌స్టేషన్‌కు చేరుకుని రైతులు, నాయకులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నచ్చజెప్పారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.ఈ ఆందోళనలో. మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ రాంసింగ్, ఎంపీటీసీ/సర్పంచ్ ఎం. సంగన్న, పెరుమాళ్ల బాలయ్య,. టీ రాములు. బాగారెడ్డి.కుమ్మరి సాయిలు తదితర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# సదాశివపేట భవానీ మాత ఆలయంలో మళ్లీ దొంగతనం..

## నెల తిరగకుండానే హుండీ అపహరణ!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో దొంగలు విసిరిన సవాల్ పోలీసులకు నిద్రలేకుండా చేస్తోంది. పట్టణంలోని గురునగర్ కాలనీలో ఉన్న శ్రీ భవాని మాతా ఆలయంలో అర్ధరాత్రి దొంగతనం జరిగింది. సీసీ కెమెరాలు ఉన్నాయన్న భయం కూడా లేకుండా.. ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లాడు ఒక దొంగ...అయితే ఈ కాలనీలో దొంగతనాలు జరగడం ఇదే మొదటిసారి కాదు! గత నెలలోనే ఇదే గురునగర్ కాలనీలో ఒక బైక్‌తో పాటు..







సరిగ్గా ఇదే భవాని మాతా గుడిలో హుండీని దొంగిలించారు. నెల రోజులు తిరగకముందే.. మళ్లీ అదే గుడిని టార్గెట్ చేసి హుండీని దొంగిలించడం విశేషం....ఒకే గుడిలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నా.. పోలీసులు కనీసం దొంగలను పట్టుకోవడంలో విఫలమయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను వెంటనే అరెస్ట్ చేసి, కాలనీలో రాత్రి వేళ పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని స్థానిక ప్రజలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.